రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

ఈ ఆర్ ఓ నూకరాజు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని విధిగా పాటించాలని నెల్లిమర్ల నియోజకవర్గ ఈఆర్ఓ నూకరాజు సూచించారు. నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో మంగళవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి సహకరించాలని కోరారు. సమావేశంలో ఎఆర్ఓ ధర్మరాజు, నాయకులు గేదెల రాజారావు, సరగడం రమేష్ కుమార్, తాళాడ సన్నిబాబు, నల్లం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటు మన బాధ్యత

అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్

విశాలాంధ్ర-విజయనగరం: ఓటు వేయడం ప్రతీఒక్కరి బాధ్యతని అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా హిజ్రాలకు మంగళవారం ఓటరు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ మన పాలకులను మనమే ఎంచుకొనే గొప్ప అవకాశాన్ని ఎన్నికలు కల్పిస్తాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 97 కోట్లమంది ఓటర్లు ఉన్న మన భారత దేశంలో ఎన్నికలు గొప్ప ప్రజాస్వామ్య క్రతువుగా పేర్కొన్నారు. భారత పౌరులంతా తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలని, ఒక్క ఓటు కూడా వృధా కాకూడదని కోరారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో వివిధ సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఫిర్యాదులు, వినతుల కోసం వివిధ రకాల యాప్‌లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఫిర్యాదు ఇచ్చిన 100 నిమిషాల్లోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జగదీష్, మున్సిపల్ సహాయ కమిషనర్ తిరుమలరావు, స్వీప్ జిల్లా నోడల్ అధికారి పి.శ్రీనివాసరావు, స్వీప్ రిసోర్స్‌పర్సన్ పద్మనాభం, హెల్పింగ్ హేండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండబాబు తదితరులు మాట్లాడారు. ఓటర్లచేత ప్రతిజ్ఞ చేయించారు.

అర్చకులపై దాడి చేసిన వైసీపీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: కాకినాడ శివాలయంలో పనిచేసే అర్చకులు సాయిశర్మ, విజయ్‌కుమార్ శర్మల పై సోమవారం గర్భగుడి వద్ద జరిగిన భౌతిక దాడులను విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత తీవ్రంగా ఖండించారు. అర్చకులను కాళ్ళతో తన్ని భౌతిక దాడికి పాల్పడ్డ వైసిపి మాజీ కార్పొరేటర్ పై కేసు నమోదు చేసి అతడ్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

రామ్‌చరణ్ జన్మదినోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణంలో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగాస్టార్ తనయుడు రామ్ చరణ్ జన్మదినోత్సవాన్ని పురస్క రించుకొని మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ వి జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని యువ నాయకుడు నాయకుడు బెల్లాన వంశీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ కార్యకర్తలు రక్తదాతలు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహశీల్దార్..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలంలోని కాపుసొంపురం, జెడ్. కుమరాం, చినఖండేపల్లి, భర్తాపురం తదితర పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ ఎస్.కిరణ్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు అనువుగా ఉండేలా చూడటంతో పాటు విద్యుత్, ర్యాంపులు, సిగ్నల్ వంటి ఏర్పాట్లు ఉండాలని వీఆర్వోలకు సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న విద్యుత్, టాయ్ లెట్స్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. తహశీల్దార్ వెంట వీఆర్వోలు, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

ఇది జగన్ సర్కార్ చేసిన హత్యే!

విశాలాంధ్ర-గజపతినగరం: రాజంపేట నియోజకవర్గం లోని ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు భార్య పద్మావతి చిన్న కుమార్తె వినయ్ ఆత్మహత్య కాదని జగన్ సర్కార్ చేసిన హత్య అని గజపతినగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. మండలంలోని మరుపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ లంక రామలక్ష్మి స్వగృహంలో విలేకరుల ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుబ్బారావు భార్య పద్మావతి కుమార్తె వినయ్ ల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తుల వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు తమ భూమిని వైసిపి నాయకులు కబ్జా చేయడంతో ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లంక రామలక్ష్మి లంక సత్యనారాయణ రామన్నపేట సర్పంచ్ అరుణ మిత్తి రెడ్డి వెంకటరమణ పొట్నూరు అప్పలరావు మిత్తిరెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యాదవుల గావు పండగలో

ఎస్‌కోట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కొత్తవలస మండలం, గొల్లలపాలెం గ్రామ యాదవుల 'గావు పండగ వారికోత్సవ' కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ మంగళవారం పాల్గొన్నారు. అనం తరం తప్పిటిగుళ్ళ ప్రదర్శన చేసిన వారిని అభినందిస్తూ పారితోషకం అందజేశారు. అలాగే సాంస్కృతిక కార్యక్ర మాలు అనేవి అంతరించిపోతున్న నేటి సమాజంలో ఇలాంటివి చెయ్యడం అభినందించదగ్గ విషయమని ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి కొనియాడారు. కార్యక్రమంలో కొత్తవలస మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలలో

6, 7, 8, 11వ తరగతులలో ప్రవేశాలకు నోటిఫికేషన్

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కుమ్మరిపేట గ్రామంలో కస్తురిబాయి స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ఆదిలక్ష్మి మంగళవారం విలేకర్లతో మాట్లా డుతూ తెలిపిన వివరాలు మేరకు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలలో 2023-24 విద్యా సంవత్సరానికి 6, 7, 8, 11వ తరగతులలో మిగిలిన సీట్లు ప్రవేశాలకు నోటిఫికేషన్, షెడ్యూల్ , ఉత్తర్వులు విడుదల అయ్యాయి. 6వ తరగతి 40 సీట్లు, 7 వ తరగతి 10 సీట్లు , 1స్ట్ ఇంటర్ (బై పి సి) 40 సీట్లు కాలి ఉన్నాయి. విద్యార్థులు కేజీబివి తెర్లాం ప్రవేశాలకు 7901098531 పై పేర్కొన్న నెంబర్ కు కావలసిన వివరాలు స్టూడెంట్ ఆధార్, తల్లితండ్రుల ఆధార్, స్టడీ. క్యాస్ట్ సర్టిఫికేట్. రేషన్ కార్డు నెంబర్. స్టూడెంట్ ఫోటో ఫోన్ నెంబర్. అందించిన చో పాటశాల వారే ఉచితంగా ఆన్లైన్‌లో అప్లై చేస్తారు అని తెలిపారు. ప్రత్యేకతలు: రెసిడెన్షియల్ విద్య, పౌష్టికాహారం, ఇంగ్లీష్ మీడియం, యోగ, గేమ్స్, మహిళ సిబ్బంది(బోధన బోధనేతర), కెరీర్ గైడెన్స్, సిసి కెమెరాల పర్యవేక్షణ, ఆత్మరక్షణ తరగతులు, సేఫ్టీ, సెక్యూరిటీ పాఠశాల ప్రత్యేకతలు అని, ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ఆదిలక్ష్మి విలేకర్లతో తెలిపారు.

గానకోకిల పి.సుశీలకు జీవిత సాఫల్య పురస్కారం

విశాలాంధ్ర-విజయనగరం : శ్రీ గురు నారాయణ కళాపీఠం తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఏప్రిల్ 1న ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు బిఏ.నారాయణ తెలిపారు. స్థానిక మయూర హొటల్ లో మంగళవారం వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ గురునారాయణ కళాపీఠం తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఏప్రిల్ 1న విజయనగరం పట్టణంలోని ఆనంద గజపతి ఆడిటోరియంలో జరుగుతాయని తెలిపారు.ఈ వేడుకలు సందర్భంగా పద్మభూషణ్, గాన కోకిల పి. సుశీలకు కళా పీఠం తరపున పరిపూర్ణ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మను సత్కరించడంతోపాటు లవకుశల సినిమాలో కుసుడు పాత్రధారి వియ్యూరి సుబ్రహ్మణ్యములను సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ గాయకులు పవన్ చరణ్ సంగీత నిర్వహణలో ప్రత్యేక సినీ సంగీత విభావరి జరుగుతుందని పేర్కొన్నారు. కళాభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కళాపీఠం అధ్యక్షురాలు డాక్టర్ జి సన్యాసమ్మ మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎంతో ఒత్తిడి పెరిగిందని,సంగీత వంటి కళల వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు.కళలకు కాణాచి గా పేరొందిన విజయనగరం లో నారాయణ కళాపీఠం ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మూడవ వార్షికోత్సవ సందర్భంగా గానకోకిల సుశీల,పంగీత దర్శకులు మణీశర్మలను సమ్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మీడియా సమావేశంలో కళా పీఠం కోసాధికారి బి.పద్మావతి, వై.వి.సత్యనారాయణ (అబ్బులు), హొటల్ మయూరి అధినేత యార్లగడ్డ బాబూరావు, సినీ గాయకుడు పవన్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈయూ నిరంతర కృషి

ఆర్టీసి ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన తరువాత ఉత్పన్నమైన అనేక సమస్యలను యం.డి ద్వారకా తిరుమలరావుతో, ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి చొరవచూపుతున్నది ఎంప్లాయిస్ యూనియన్ మాత్రమే అని రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు తెలిపారు. మంగళవారం స్థానిక అమర్‌భవన్‌లో జిల్లా ఎపి పిటిడి (ఆర్టీసి) ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దామోదరరావు మాట్లాడుతూ త్వరలో అందరికి లామినేటెడ్ డిజిటల్ ఇండెంటిటీ కార్డ్స్ అన్ని కేటగిరుల సిబ్బందికి ఐదు సంవత్సరాలకు ఒక సారి రెన్యూవల్ చేసుకొనే పద్దతిలో ఇస్తున్నారని తెలిపారు. 2017 పే-స్కేల్స్ అరియర్స్ 2030 వరకు రిటైర్ అయినవారికి ఇ.యు రాష్ట్రకమిటీకృషి మేరకు చెల్లింపులు జరిగాయని, మిగిలి ఉన్నవారిలో 2031 నుండి 2060 వరకు రిటైర్డ్ అయ్యే వారికి ఇప్పుడు 50% ఇస్తున్నారు.ఇంకో 50% పూర్తిగా ఒకే సారి ఇవ్వాలని కోరియున్నాము త్వరగా వాటిని కుడా దశలవారిగా ఇప్పించుటకు కృషి చేస్తున్నామన్నారు అనంతరం ఈ యు డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.బానుమూర్తి మాట్లాడుతూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా ఏర్పడుచున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇ.యు రాష్ట్రఉపాధ్యక్షులు పెదమజ్జి సత్యన్నారాయణ, జోనల్ కార్యదర్శి బాసూరికృష్ణమూర్తి,జోనల్ నాయకులు కె.వి.రమణ,యం.సత్యవతి,బి.జనార్దన తో పాటు ఉమెన్ కమిటి జిల్లా నాయకురాలు డి.అరుణతో పాటు జిల్లా నాయకులు, యస్.కోట, విజయనగరం డిపో అధ్యక్షులు ఏ.శ్రీనివాసరావు, కె.యస్.స్వామి,కొల్లికోటేశ్వరరావు,చవక శ్రీనివాసరావుతో పాటు అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. విజయనగరం ఆర్టీసి ఇ.యు జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షులు గా కె.కృష్ణారావు (యస్. కోట డిపో)వర్కింగు ప్రెసిడెంటు టి.వి.కె.యస్.నారాయణ,జిల్లా కార్యదర్శి జి.రవికాంత్,కోశాధికారి సి.హెచ్.వి.పట్నాయక్ తో పాటు మరో ఆరుగురి సబ్యులను కార్యవర్గంలోకి ఎన్నుకున్నారు.

చింతాడలో టీడీపీకి షాక్

టిడిపి నుంచి పలువురు వైకాపాలో చేరిక

విశాలాంధ్ర-జామి: మండలంలో ప్రధాన పార్టీనుంచి చేరికలు ప్రారంభమయ్యాయి. ఈతరహాలో మండలం లోని చింతాడ గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ అమరవిల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఐదు కుటుంబాలుకు సుమారు 30మంది ఓటర్లు మంగళ వారం వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్,జెడ్పటిసి గొర్లె సరయు సమక్షంలో వైకాపాలో చేరారు. వీరికి గొర్లె రవికుమార్ పార్టీ కండువాలు వేసి అహ్వానించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సియం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలును ప్రజలు అదరిస్తున్నారని అన్నారు. త్వరలో పలు గ్రామాలనుంచి భారీ ఎత్తున చేరికలు ఉంటాయని తెలిపారు. ఎన్నికలకు ఇప్పటికే తమ పార్టీ తరుపున సిద్దంగా ఉన్నామని, ఎన్నికల కమిషన్ నిభందనలకు అనుగుణంగా నడుచుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో చింతాడ గ్రామ సర్పంచ్ అప్పాన సుబ్రమణ్యం, ఎ.వి.ధనుజయ్, డి.మల్లునాయుడు, ఇ.సత్యనారాయణ, కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రతను సమీక్షించిన కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల ఇవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ మంగళవారం తనిఖీ చేశారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. గోదాములను తెరిపించి, నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన గదులను, ఇవిఎంలను పరిశీలించారు. అనంతరం మళ్లీ గోదాములకు సీళ్లు వేయించారు. గోదాముల్లోని సిసి కెమేరాలను తనిఖీ చేశారు. ఇవిఎంల తొలిదశ తనిఖీకి ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ ప్రభాకర్, నెల్లిమర్ల తాశిల్దార్ రామరాజు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు సముద్రాల రామారావు, కుటుంబరావు, గేదెల రాజారావు, తాలాడ సన్నిబాబు, పద్మనాభం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలు వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ ప్రజలు ఖాళీ స్థలాల పన్నులు, ఇంటి పన్నులు వడ్డీ లేకుండా చెల్లించదానికి అవకాశం కల్పిం చిందని మున్సిపల్ చెల్లించ వలసిన పనులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో ఆస్తి పన్ను రికవరీ పైన సంబంధిత సిబ్బందిపై మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్నుల వసూళ్ళలో వెనుకబడి ఉన్న కంచర వీధి, పూల్ బాగ్, కుమ్మరివీధి, రావువారి వీధి మరియు మల్లమ్మపేట సచివాలయాల అందరూ సెక్రటరీలు, సచివాలయాలు ఇన్చార్జులు నోడల్ ఆఫీసర్లతో ఆస్తి పన్ను కొళాయి పన్ను మరియు ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇంకను ఐదు రోజులే ఉన్నందున కలెక్షన్లు వసూళ్లపై వేగం పెంచాలని, ఆస్తి పన్ను పై వడ్డీ మాఫీ ఉన్నందున ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, శెలవు రోజులు అయినప్పటికీ ఈనెల. 29గుడ్ ఫ్రై డే మరియు 31 నఆదివారం సైతం పురపాలక సంఘ కార్యాలయంలో పన్ను వసూళ్లకు ప్రత్యేక కౌంటర్ అందుబాటులో ఉంటుందన్న విషయం ప్రజల్లోకి తీసుకు వెల్లి శతశాతం పన్నులు వసూళ్ళు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించండి

జనసేన బిజెపి టిడిపి ఉమ్మడి అభ్యర్థి బేబినాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును, ఎమ్మెల్యేగా తనను గెలిపించడానికి ఓటర్లు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని జనసేన బిజెపి టిడిపి టిడిపి ఉమ్మడి అభ్యర్థి బేబినాయన పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణం ఆరో వార్డులో టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి బేబీ నాయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఐ అవార్డు ప్రజలు బేబీ నాయనకు బ్రహ్మారథం పట్టారు. అడుగడుగునా మహిళలు నుదుటన కుంకుమ బొట్టు పెట్టి ఆహ్వానం పలికారు. ఈ ప్రచారంలో టిడిపి నాయకులు శరత్, ఆరో వార్డు గెంబలి శ్రీనివాసరావు, వెలగాడ హైమావతి పెద్ద ఎత్తున టిడిపి జనసేన బిజెపి అభ్యర్థులు పాల్గొన్నారు.

తారాపురంలో కేంద్ర బలగాలతో కవాతు

విశాలాంధ్ర-రామభద్రపురం: మండలంలోని తారాపురం, ముచ్చర్ల వలస, భూ సాయవలస గ్రామాలలో స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు వీధులలో కవాతు నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడారు రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సి ఎ పీఎఫ్ బలగాలతో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రశాంతంగా, స్వేచ్ఛగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఈ కవాతు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

వాలంటీర్లను అగౌరవపరచడం సరికాదు

ఎమ్మెల్యే అప్పల నరసయ్య

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే అప్పల నరసయ్య మాట్లాడుతూ గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు కంటే వాలంటీర్లు ఉత్తమ సేవలు అందిస్తున్నారని అన్నారు అలాంటి వాలంటీర్లను వారి ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా తెలుగుదేశం శ్రేణులు ఉగ్రవాదులు అన్నట్లుగా మాట్లాడడం సరికాదన్నారు ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు పార్టీ నాయకులు మండల సురేష్ కర్రి రామునాయుడు, రేగ సురేష్ మండల లక్ష్మ నాయుడు కర్రి నానాజీ జె సి ఎస్ కన్వీనర్ కనకల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నిధులు విడుదలపై టీడీపీ హర్షం

విశాలాంధ్ర-జామి: జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం డబ్బులు కోసం రైతులు ఎదురు చూసారని, ఎట్టకేలకు మంగళవారం నుంచి నిధులు విడుదల పట్ల మండల తెలుగుదేశం పార్టీ హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం జామిలోని శ్రీవేంకటేశ్వర కళ్యాణమండపంలో నిర్వ హించిన విలేఖరుల సమావేశంలో మాజీ జెడ్‌పిటిసి బందారుపెదబాబు, మండల పార్టీ ప్రధానకార్యదర్శి వర్రి రమణలు మాట్లాడారు. గతంలో రైతులు ఇబ్బందులను దృష్టిలోపెట్టుకుని అనేక విదాలుగా ప్రయత్నాలు చేసామ న్నారు. చివరకు మంగళవారం జామిలో రైతుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించేందుకు సిద్ధమయ్యా మన్నారు. ఈవిషయం తెలుసుకున్న సివిల్ సప్లయిస్ ఎండి రైతులకు వెంటనే చెల్లింపులు చేస్తామని, ధర్నా చేపట్టవద్దని సూచించారన్నారు. ఆమె చెప్పిన ప్రకారం మంగళవారం అనేకమంది రైతుల ఖాతాలలో ధాన్యం నగదు పడిందని, ఇందుకుగాను సివిల్ సప్లయిస్ అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తు న్నామన్నారు. ఈసమావేశంలో టీడీపీ నేతలె బోని జీవన్, గొల్లు ఎర్నిబాబు, వేంద్రపుశ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలిపల్లి అమ్మవారి మారు యాత్ర

విశాలాంధ్ర-రాజాం: ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి మారు జాతర మంగళవారం నేటి ఉదయం తెల్లవారుజామున 5:00 నుండి అమ్మవారిని దర్శించుకొనుటకై భక్తులు వందల మంది గుడి ముందు నిలుచుని అమ్మవారికి భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఆలయ ప్రధాన అర్చకులు వేమకోటి సూర్యనారాయణ శర్మ భక్తులకు పూజలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అనువంశక ధర్మకర్త వాక చర్ల దుర్గాప్రసాద్, ఈవో బీ.వీ. మాధవరావు, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

శ్రీనివాసా.. ఏమిటీ పరీక్ష..?

'రాజీ' కీయ అనుభవలేమే కారణమా..!

- అంతా సద్దుమణుగుతున్న వేళ పుకార్లు

-అయోమయంలో నియోజకవర్గ క్యాడర్, కార్యకర్తలు

విశాలాంధ్ర-జామి: మొన్నటి వరకు గజపతినగరం నియోజకవర్గంలో రెండు పేర్లు అభ్యర్థుల పోటీలో ఉన్నాయి. కానీ అధిష్టానం యువతవైపు మొగ్గు చూపడంతో రాజకీయ వారసత్వం కలిగిన యువకుడిని బరిలోకి దింపింది. మొదట్లో నియోకవర్గంలోని 5మండలాలలోని క్యాడర్ ఒక్కసారిగా ఖంగుతిన్నారు. తమ నాయకునిగా పార్టీని నడిపించిన మాజీ ఎమ్మెల్యే డా. కె.ఎ.నాయుడుకి టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ర్యాలీలు చేసారు. కానీ అధిష్టానం మాత్రం చోద్యం చూస్తూ కూర్చుంది. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో సుడిగాలి పర్యటన చేసిన అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తనకు ఏవిధంగా టిక్కెట్ వచ్చిందో అందరికీ వివరించారు. తనకు సహకరించాలని మీరు, మన నాయకులు చెప్పిన ప్రకారం నడుచుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో మండల స్థాయిలో నేతలు కొంతవరకు శాంతించారు. అభ్యర్థి ఎవరైనా తెలుగుదేశం పార్టీకి చేయాల్సిందే కదా అని తమలో తామే సమర్దించుకున్నారు. అభ్యర్థి శ్రీనివాస్ కూడా తన సొంతబాబాయ్ అయిన డా. కె.ఎ.నాయుడుకూడా తనతో వస్తారని చెప్పడంతో క్యాడర్ అంతా హమ్మయ్యా అనుకున్నారు.

ప్రధానంగా రాజకీయ వంశంనుంచి వచ్చిన కొండపల్లి శ్రీనివాస్‌కు పెద్దగా రాజకీయ అనుభవం లేదు. తండ్రి కొండలరావు గంట్యాడ ఎంపిపిగా చేసారు. గతదంలో ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో నిలిచి చివరి నిమిషంలో అతని తమ్ముడు డా. కె.ఎ.నాయుడుకు పార్టీ టిక్కెట్ ఇచ్చింది. అనంతరం కుటుంబంలో కొన్ని తగాదాలు సైతం జరిగినట్లుగా సమాచారం. ఇప్పుడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న డా. కె.ఎ.నాయుడుకు దాదాపు టిక్కెట్ ఖరారు అనుకునే సమయంలో తెరపైకి అన్నకుమారుడు పేరు రావడంతో కొంతవరకు అసంతృప్తిగా ఉన్నారు. ఈఅసంతప్తిని చల్లార్చడంలో శ్రీనివాస్ విఫలమయ్యారనే వార్తలు వస్తున్నాయి. ఇక ఇదే టిక్కెట్‌ను ఆశించిన కరణం శివరామకృష్ణకు సైతం శ్రీనివాస్‌కు టిక్కెట్ ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈనేపథ్యంలో తాజాగా అభ్యర్థిని మారుస్తారని, మాజీ మంత్రి కళా వెంకటరావుకు ఇక్కడనుంచి టిక్కెట్ ఇస్తారని, అందుకు ఇద్దరు నేతలు అంగీకారం తెలియజేస్తున్నట్లు వార్తలు వస్తుండడంతో నియోజకవర్గంలోని క్యాడర్, కార్యకర్తలు మరోసారి ఆందోళనలో పడ్డారు. చివరకు ఎవరిని బరిలో ఉంచుతారో, లేక శ్రీనివాస్‌నే కొనసాగిస్తారో కొద్ది రోజులు ఆగితేకానీ అర్ధంకాదని కార్యకర్తలు అనుకుంటున్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

యువతతో ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే చినప్పలనాయుడు

విశాలాంధ్ర-రామభద్రపురం : రానున్న సార్వత్రిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా యువత అంతా పనిచేయాలని బొబ్బిలి శాసనసభ్యులు ఎస్ వెంకట చిన్నప్పలనాయుడు యువతని కోరారు . మంగళవారం భూ సాయ వలన వ వద్ద ఉన్న కన్వెన్షన్ హాలులో మండల యువతతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ఐదోసారి కూడా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైకాపా ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో అమలు చేసిన ఘనత తమకే దక్కుతుందని అన్నారు. పథకాలన్నీ మరల ప్రజలకు అందాలంటే వైకాప ప్రభుత్వం అధికారంలో ఉండాలని కోరారు. చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోనికి బలంగాతీసుకొని వెళ్లాలని అన్నారు. ముఖ్యంగా రాజులకు రైతు బిడ్డకు మధ్య ఈ ఎన్నిక ఉంటుందని దానిని దృష్టిలో పెట్టుకొని కష్టపడి పనిచేసే వారికే ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానంటేనే ఓటు వేయాలని లేదంటే వేయవద్దని అన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎక్కువగా ప్రజల్లోనే ఉన్నానని, ఇంకా ప్రజల్లోనే ఉంటానని, అందుకే ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. పార్లమెంట్ సభ్యులు చంద్రశేఖర రావు మాట్లాడుతూ, ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని హితోపలికారు. రాజులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి నియోజకవర్గ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. 15 సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని రాజులు పరిపాలించారని ఏ ఒక్క అభివృద్ధి కూడా చేయలేదని అన్నా రు. మరోసారి వైకాపా ప్రభు త్వాన్ని ఆదరించి నన్ను ఎంపీగా గెలుపొం దిం చాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిహెచ్ లక్ష్మణరావు, జడ్పిటిసి, ఏ సరస్వతి, ఎమ్మెల్యే తనయుడు శ్రీకాంత్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీ నాయుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు మండల యువత అధ్యక్షులు ఏకనాథ్, వైస్ ఎంపీపీ బెల్లన ప్రసాద్ పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పిఎసిఎస్ అధ్యక్షులు కె శేఖర్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో సాయిశ్రీ

విశాలాంధ్ర-రామభద్రపురం: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నామని బొబ్బిలి రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయి శ్రీ తెలిపారు. మంగళవారం తారాపురం రామభద్రపురం, కొట్టక్కి తదితర గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయో లేవని ఆరా తీశారు. ఒకవేళ సౌకర్యాలు లేక పోతే తక్షణమే సౌకర్యాలు కల్పించాలని తాసిల్దార్ సులోచనరాణికి సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వంలోనే మహిళలు ఆర్థిక అభివృద్ధి

తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం,

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: తెలుగుదేశం ప్రభుత్వంలోనే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని తెలుగు మహిళా కమిటీ సభ్యులు సువ్వారి అనురాధ బేగం, పత్తిగిల్లి సూర్యకుమారి అన్నారు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు , నియోజకవర్గ ఇంచార్జ్,తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సూచన మేరకు తెలుగు మహిళా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం 1,13,14వ డివిజన్‌లలో "డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశము" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాతే మహిళలకు గుర్తింపు వచ్చిందని, మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం, తరువాత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేసారని, గ్యాస్ కనెక్షన్లు వంటివి ఇచ్చారని తెలిపారు. ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం జనసేన పార్టీ లు ఉమ్మడిగా ప్రకటించిన "కలలకు రెక్కలు" అనే సరికొత్త పథకం గురించి చెబుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అని వివరించారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు వంటివి విపరీతంగా పెరిగాయని, మహిళలకు రక్షణ కల్పించడం లో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శించారు. విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు కి మీరంతా మద్దతు తెలుపుతూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కమిటీ సభ్యులు పద్మలత, మద్దాల నాగకుమారి, చందక స్వప్న సుంకరి సునీత, మురగడాపు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలి

మండల విద్యాశాఖాధికారి ప్రసాదరావు

విశాలాంధ్ర-వంగర: విద్యార్థుల సామర్థ్యాలు మరింతగా మెరుగుపడేటట్లుపెంపొందించటానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని రేగిడి ఆమదాలవలస మండల విద్యాశాఖాధికారి ఒన్ ప్రసాదరావు సూచించారు. మంగళవారం ఉదయం విశాఖపట్నం అర్‌జెడి ఆదేశాల మేరకు ఆయన వంగర మండలం అరసాడ ఎంపీపీయస్ ఒన్ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోనే అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మూడు, నాలుగు, ఐదవ తరగతుల విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన టీచింగ్ రైట్ లెవెల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. లెర్న్ ఏ వర్డ్ ఏ "డే"అమలు చేస్తున్నారు కానీ, సెంటెన్స్ రూపంలో ఉపయోగాన్ని మరింతగా అమలుచేయలేదనీ,మరింతంగా అమలు చేయాలని సూచించారు. ఎక్కువ మంది విద్యార్థులకు రీఓరియెంట్ ఇన్‌స్ట్రక్షన్ మెరుగైన అభ్యాస అవకాశాలను అందించిందన్నారు.సరైన స్థాయిలో బోధించడం (టీఏఆర్ఎల్) అనేది భారతీయ ఎన్‌జిఓ ప్రథమ్ అభివృద్ధి చేసిన విధానం, ఇది ప్రాథమిక పాఠశాల నుండి నిష్క్రమించే ముందు పిల్లలందరికీ గణితంలో, చదవడంలో పునాది నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకావాలన్నారు. బోధనా స్థాయిలో, విధానం సాధారణ సాధనాన్ని ఉపయోగించి పిల్లల అభ్యాస స్థాయిలను అంచనా వేయడం ద్వారా పని చేస్తుంది. వయస్సు లేదా గ్రేడ్ కంటే అభ్యాస స్థాయిల ఆధారంగా పిల్లలను సమూహపరచడంబీ ఆకర్షణీయమైన బోధన,అభ్యాస కార్యకలాపాల శ్రేణిని ఉపయోగించడం,పాఠ్యాంశాలపై కాకుండా పునాది నైపుణ్యాలపై దృష్టి పెట్టడం అవసరమ న్నారు. విద్యార్థుల పురోగతిని ట్రాక్ చేయడం, ప్రభుత్వ వ్యవస్థల్లో టీఏఆర్ఎల్ అమలుమద్దతు, అలాగే పాఠశాల వ్యవస్థలోని వివిధ స్థాయిలలో సమీక్షలు, అన్నీ ప్రోగ్రామ్ ప్రభావానికి దోహదం చేస్తాయన్నారు. గత పదిహేనేళ్లుగా జే - పాల్‌అనుబంధ పరిశోధకుల యాదృచ్ఛిక మూల్యాంకనాల శ్రేణి, బాగా అమలు చేయబడినప్పుడు టీఏఆర్ఎల్ స్థిరంగా అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తుందని, కఠినంగా మూల్యాంకనం చేయబడిన విద్యా కార్యక్రమాలలో కొన్ని అతిపెద్ద అభ్యాస లాభాలకు దారితీసిందని చూపించిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్.అప్పలనాయుడు, సీ అర్ ఎం టి ఎం గణపతిరావు, వై .మురళీకృష్ణ మాస్టారు హాజరయ్యారు.

తెలగ కులస్తులకు బీసీ రిజర్వేషన్ కల్పించడానికి రాజకీయ నాయకుల హామీ ఇవ్వాలి

స్పందించకపోతే తెలగా కులస్తుల నుండి ఎమ్మెల్యే అభ్యర్థిని నిలబడతాం

ఆకులు దామోదర్, స్వాతి రెడ్డి హరికృష్ణ

విశాలాంధ్ర-బొబ్బిలి: తెలగా కులస్తులకు బీసీ రిజర్వేషన్ కల్పించే విషయం పై అన్ని రాజకీయపార్టీలు హామీ ఇవ్వాలని రాజకీయ నాయకుల స్పందించకపోతే తెలగా కులస్తులు తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా రానున్న ఎన్నికల్లో పోటీకి దింపుతామని తెలగ కులస్తుల సంఘం నాయకులు ఆకులు దామోదర్ రావు, పాతిరెడ్డి హరికృష్ణ హెచ్చరించారు. ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ నేతలు తెల్లగా కులస్తులకు బీసీ రిజర్వేషన్ కోసం ప్రకటన చేయలేదని తెలగా కులస్తులపై వారికి ఎంత అభిమానం ఉందో అర్థమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలగా కుల ఓట్లతో గద్దెనెక్కిన రాజకీయ నాయకులు తెలగా కులస్తుల రిజర్వేషన్ కోసం ఆలోచించాలని హితవు పలికారు. తెలగా కులస్థులకు బీసీ రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేస్తాం అని ఏ రాజకీయ పార్టీ మాకు హామీ ఇవ్వని పక్షంలో మేమే మా కులం నుండి నిజాయితీగా ప్రజల కోసం అలాగే మా కులం కోసం పని చేసే నాయకుడిని పోటీకి దింపుతామని అన్నారు. మంగళవారం పట్టణం స్థానిక ఐటిఐ కాలనీలో తెలగా కుల సంక్షేమ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బొబ్బిలిలో మున్సిపల్ లో ప్రథమగా తెలగ కులస్తుడు మున్సిపల్ చైర్మన్‌గా ఆరి గంగయ్య తప్పా కులంలో ఎవరూ కూడా ఇంత వరకూ ఎటువంటి రాజకీయ పదవులు అవకాశం కల్పించలేదని అన్నారు. నియోజక వర్గంలో రాజకీయ నాయకులు ఓట్లకోసం వాడు కుంటున్నారే తప్పా, రాజకీయ ప్రాధాన్యత గానీ బీసీ రిజర్వేషన్ గానీ కల్పించేందుకు కనీస ప్రయత్నం చెయ్యడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ ఏర్పడినాక పురపాలక చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి నిస్వార్థంగా నిజాయితీగా బొబ్బిలి ని ఎంత అభివృద్ధి చేశారని అన్నారు..రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఈసారి 2024 లో జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ తెల్లగా కులస్తులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహకరించకపోతే మేము ఓ నిర్ణయానికి వచ్చాం ఈసారైనా మా రిజర్వేషన్లపై ఏ రాజకీయ పార్టీ సరియైన హామీ ఇవ్వకపోతే మ కులం నుండి సమర్థుడైన నాయకుడిని, ఆరి గంగయ్య ఆదర్శాలతో ఆయనలా అహర్నిశలు ప్రజా సమస్యలపై స్పందించే వాడిని ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తామని అన్నారు.

టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 134 కుటుంబాలు వైసీపీలో చేరిక : డిప్యూటీ స్పీకర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పాలన, స్థానికంగా తాము చేసిన అభివృద్ధికి ఆకర్షితులై అనేకమంది తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన కుటుంబాలు వైసీపీలో చేరుతుండడం ఆహ్వానించదగ్గ పరిణామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం 5, 6, 7 డివిజన్ ప్రాంతాల తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన 134 కుటుంబాలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సమక్షంలో వైసిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పాలన సాగుతోందని అన్నారు. స్థానికంగా నగరాభివృద్ధికి శక్తి వంచన లేకుండా తాము కృషి చేసామన్నారు. చేసిన పనులను చెప్పుకోలేక ప్రతిపక్షం లేనిపోని ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజలు మాత్రం మంచి ఆలోచనతో వైసీపీని గెలిపించేందుకు గట్టి నిర్ణయంతో ఉన్నారన్నారు. 4 సంవత్సరాల 10 నెలల కాలంగా జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమం ప్రజలకు అందిందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి డివిజన్ స్థాయి నాయకుల నుండి తన వరకు అవసరమైన సహాయ సహకారాలను ప్రజలకు అందించామన్నారు. స్వప్రయోజనాలు జరగలేదన్న అక్కసు తోనే కొంతమంది పార్టీ వీడుతున్నారని అన్నారు. అయితే అంతకు రెట్టింపు ప్రజలు ఇతర పార్టీల నుండి తమ పార్టీలోకి చేరుతున్నారని చెప్పారు. పార్టీని వీడి వెళ్లిపోయిన వారికి వీడ్కోలు పలుకుతున్నామని, పార్టీలోకి వచ్చే వారికి సాదరంగా స్వాగతం పలుకుతున్నామని అన్నారు. విలువ లేని వారు ఎన్ని మాట్లాడినా వాటికి విలువ ఉండదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఎన్నికల అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ద్వారా వైసిపి సత్తా ఏంటో మరోసారి రుజువు కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్వీవి రాజేష్ ,రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, వివిధ డివిజన్లో కార్పొరేటర్లు పొంతపల్లి మాలతి, గాదం మురళి, అల్లు చాణిక్య, కేవీపీ రాజు,మాజీ కౌన్సిలర్ కోరాడ సూర్య ప్రభావతి, జోనల్ ఇన్చార్జులు బోడసింగి ఈశ్వరరావు, పొంతపల్లి గోపి, నమ్మి సూరిబాబు, నమ్మి ఈశ్వరరావు, పైల లక్ష్మి, ధనలక్ష్మి ,బొద్దాన శ్రీను, బంధపు రమణ, బొద్దాన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గొల్ల పేరంటాలమ్మ జాతర ఆదాయం రూ.2,51,178 లు

విశాలాంధ్ర-చీపురుపల్లి: మండలంలోని మెట్టపల్లి గ్రామంలో ఉన్న శ్రీ గొల్ల పేరంటాలమ్మ జాతర ఆదాయం 2,51,178 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఆలయం వద్ద దేవాదాయ శాఖ కమిషనర్, గ్రామపెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు. గురువారం నుంచి ఆదివారం వరకు నాలుగు రోజులపాటు జరిగిన శ్రీ గొల్ల పేరంటాలమ్మ జాతర మహోత్సవాల సందర్భంగా హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని సిబ్బంది లెక్కించినట్లు ఆయన తెలిపారు.

టీడీపీ ని వీడి 100 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-రాజాం: విజయనగరం జిల్లా రాజాం మున్సిపాలిటీ పరిధి కొండంపేట గ్రామంలో సుమారు 100 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని నియోజకవర్గ ఇన్చార్జ్, అభ్యర్థి తలే రాజేష్ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజేష్ మాట్లాడుతూ వచ్చే ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా నుండి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం పట్టణం 6,7,45,వ డివిజన్ లకు చెందిన కంది రాంబాబు, కోట్ల అప్పలనాయుడు, మరియు ఆల్తి చిట్టిబాబు గార్లతో పాటు సుమారు 80 కుటుంబాల వారు మంగళవారం అశోక్ గారి బంగ్లాలో తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి గారి సమక్షంలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువాతో ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెనొప్పితో యువకుడు మృతి

ఉప్పాడ శ్రీకాంత్ ఫైల్

విశాలాంధ్ర-తెర్లాం: మండలానికి చెందిన యువకుడు గుండెనొప్పి కారణంగా అకాల మృతిచెందాడు. కుటుంబీకుల వివరాలివి.. మండలంలో ఉద్దవోలు గ్రామానికి చెందిన ఉప్పాడ శ్రీకాంత్(32) సుందరాడ గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం విధులు నిర్వహించేందుకు ఉద్దవోలు నుంచి సుందరాడ సచివాలయం కు ద్విచక్ర వాహనంపై వస్తుండగా సుందరాడ కు ఉద్దవోలు మధ్య సూరి కొండ మలుపు వద్ద శ్రీకాంత్‌కు ఒక్కసారిగా వచ్చింది. దీంతో అక్కడ నెమ్మదిగా బండిని ఆపాడు. నొప్పి మరింత ఎక్కువ రావడంతో అక్కడే పడిపోగా, స్థానికులు కుటుంబానికి సమాచారం అందించడంతో వారు రాజాం కేర్ ఆస్పత్రికి తరంచగా ఆసుపత్రి సిబ్బంది పరిశీలించి అప్పటికే చనిపోయారని వైద్య అధికారులు చెప్పారు. స్థానికుల వివరాలమేరకు శ్రీకాంత్ మృతిచెందినట్లు గ్రామస్థులు అంటున్నారు. తన తల్లిదండ్రులు రామారావు, పద్మ చేతికంది వచ్చిన కొడుకు అకాల మరణం చెందడంతో తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారని గ్రామస్తులు తెలిపారు.

ఎన్నికల నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించండి రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిశ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి: రానున్న ఎన్నికల్లో ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని రవీంద్ర డివిజనల్ రవీంద్ర డివిజన్ అధికారి ఏ సాయిశ్రీ పిలుపునిచ్చారు. మంగళవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నేతలతో ఎన్నికల నిబంధనల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో తహశీల్దార్ త్రినాధరావు నాయుడు, ఎన్నికల డిటి రెడ్డి సాయి కృష్ణ కుమార్, వివిధ రాజకీయ పార్టీ లకు చెందిన నేతలు పాల్గొన్నారు.

చిరు వ్యాపారికి పెద్ద సాయం

విశాలాంధ్ర విజయనగరం రూరల్ : కష్టంలో ఉన్నవారిని అక్కున చేర్చుకుని చేతనైనంత సాయం చేయడమే జిల్లా ఆర్యవైశ్య మిత్రుల గ్రూప్ లక్ష్యమని గ్రూప్ అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ అన్నారు. మంగళవారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద జరిగిన సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ జామి మండలం రామభద్రపురంలో చిరు వ్యాపారం చేస్తూ జీవిస్తున్న తెలగంశెట్టి సత్యనారాయణ దంపతులు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డారు. తీవ్ర గాయాలుతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున ఆకుటుంబం నకు ఆర్థికంగా ఆదుకోవాలని గ్రూప్ సభ్యుల సహకారంతో వైద్యం కోసం రూ,1 లక్ష 20 వేల రూపాయలు సత్యన్నారాయణ కుటుంబ సభ్యులకు అందించారు. జిల్లా ఆర్యవైశ్య మిత్రులు రూ45వేలు, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ రూ75 వేలు సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మిత్రుల గ్రూప్ కార్యదర్శి డిమ్స్ రాజు, సముద్రాల నాగరాజు, వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ ఆత్మకూరి సాంబమూర్తి, గుంపిన నారాయణరావు,బిపిఎస్.రామయ్య,కుమ్మరిగుంట శ్రీనివాసరావు తీగెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో మనమంతా అప్రమత్తంగా ఉండాలి

విజయనగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : రానున్న ఎన్నికల్లో మనమంతా అప్రమత్తంగా ఉండాలని విజయనగరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళవారం అశోక్ బంగ్లాలో విజయనగరం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయనగరం శాసనసభ తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో మనమందరం అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఓటర్ల జాబితాను అందరు క్షుణ్ణంగా పరిశీలించాలని, దొంగ ఓట్లను గుర్తించడం, అదేవిధంగా కొత్త ఓటర్ల చేర్పులు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కుటుంబ సాధికార సారధులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ అంశాలను ప్రతిరోజూ సమ న్వయం చేయడానికి కొంత మంది సీనియర్ నాయ కులకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందన్నారు, అందరూ కలిసి ఉత్సాహంగా పనిచే యాలని కోరారు. అదే విధంగా న్యాయవాదులు కూడా అందరికి అందు బాటులో ఉంటారని తెలియజేసారు. ఈ సమావేశంలో నియోజక వర్గం లో గల రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, పట్టణ/మండల స్థాయి కమిటీల నాయకులు, వార్డు/గ్రామ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్పొరేటర్ అభ్యర్థులు, ఎంపిటిసి, సర్పంచ్ అభ్యర్థులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్లపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ఆక్షేపణీయం : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజాహిత పాలనకు కీలకంగా ఉన్న వాలంటీర్లపై ప్రతిపక్ష నేతలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ఆక్షేపణీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఈరోజు 6, 7 డివిజన్ పరిధిలలో జరిగిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. మహిళలు హారతులు ఇచ్చి విజయ తిలకాలను దిద్దారు. పలువురు పూలమాలలతో సత్కరించారు. శాలువలు కప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కొన్నిచోట్ల పూల వర్షాన్ని కురిపించారు. ఇంటింటికి వెళ్లి వైసీపీని గెలిపించాలని మరోసారి తనను శాసనసభ్యుడిగా ఎన్నుకోవాలని కోలగట్ల కోరారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్తుంటే ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన ప్రతి ఒక్కరికి ఆనందదాయకంగా ఉందన్న విషయాన్ని ప్రజలు బహిరంగంగానే తెలియపరుస్తున్నారన్నారు. ప్రతినెల ఒకటో తేదీ కల్లా స్వయంగా ఇంటికి వెళ్లి పింఛన్లను అందజేయడంతో వృద్ధులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముంగిటికే తీసుకుని వెళుతున్న వాలంటీర్ వ్యవస్థ అద్భుతమైన పనితీరును కనపరచడంతో ప్రతిపక్షంలో గుబులు రేగుతోందని అన్నారు. అందుకే వాలంటీర్లపై గంటకో మాటను మాట్లాడుతున్నారని అన్నారు. అవినీతికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే నిధులు జమ కావడంతో వాలంటీర్ వ్యవస్థ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దీంతో ప్రతిపక్షానికి భయం పట్టుకుందని అన్నారు. వాలంటీర్ వ్యవస్థను దెబ్బతీయాలని ఎన్నో కుయుక్తులుపన్నారని అన్నారు. వాలంటీర్లను ఎన్నికల అనంతరం తొలగించబోమని బయటకు ప్రకటిస్తు న్నప్పటికీ లోలోపల అంతర్మధనం చెందుతున్నారని అన్నారు. ఇందుకు సాక్ష్యంగా నిన్నటి రోజున శ్రీకాళహస్తిలో తెదేపా అభ్యర్థి వాలంటీర్లను అవమానకరంగా వ్యాఖ్యానించారని అన్నారు. వాలంటీర్లు తీవ్రవాదులుగా జిహాదీలుగా పేర్కొనడం అభ్యంతరకరమని అన్నారు. ఇటువంటి పోకడలను మానుకొని ప్రజలకు ఏ మేలు చేస్తారో తెలియపరచాలని చెప్పారు. తాను అధికారం చేపట్టాక నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించానన్నారు. దీంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. ప్రజలకు దాహార్తి సమస్యను తీర్చగలిగామన్నారు. మరోసారి తనను శాసనసభ్యుడిగా ఎన్నుకున్నట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయ యాదవ్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, జోనల్ ఇన్చార్జిలు బొద్దాన అప్పారావు, బోడ సింగి ఈశ్వరరావు, రెడ్డి గురుమూర్తి, స్థానిక కార్పొరేటర్లు పొంతపల్లి మాలతి, ఆల్తి సత్యకుమారి, గాదం మురళి, మాజీ కౌన్సిలర్ కోరాడ సూరి ప్రభావతి, గదుల సత్యలత తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 శాస్త్రవేత్తలో ఒకరు ఎస్ డి ఎస్ కళాశాల పూర్వ విద్యార్థి కరణం దుర్గాప్రసాద్

నేడు కళాశాలలో శాస్త్రీయ పరిజ్ఞానం పై ఆయన ప్రసంగం

విశాలాంధ్ర-గరివిడి: చంద్రయాన్- 3ని నింగిలోకి విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తల యంత్రాంగంలో కీలక పాత్ర వహించిన ఎస్ డి ఎస్ కళాశాల పూర్వ విద్యార్థి కరణం దుర్గాప్రసాద్ 2024 మార్చ్ 27 ఉదయం 10గంటలకు పట్టణం లో ఉన్న ఎస్ డి ఎస్ అటానమస్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు చంద్ర మండలంలో చంద్రుడుపై చేసిన ప్రయోగాలు గురించి సాంకేతిక విజ్ఞానం గురించి భవిష్యత్తులో ఇస్రో చేయబోయే పరిశోధన అంశాలపై ఉపన్యాసమును, ఆయన సుదీర్ఘ ప్రయాణ తదితర అంశాలపై మాట్లాడుతారని ఈ కార్యక్రమంలో గరివిడి చీపురుపల్లి మండల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనవలసిందిగా ఆహ్వానం పలుకుతున్నాం అని శ్రీరామ్ విద్యాపీఠ్ సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ టి.కమలాకరరావు మంగళవారం నాడు ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

భారీగా ఇసుక అక్రమ తరలింపు !

పట్టని అధికారులు

విశాలాంధ్ర-వంగర: పట్టపగలే ఇసుక అక్రమంగా తరలింపు జరుగుతున్నా అడిగే నాధుడేలేకపోవటంతో అక్రమార్కుల పంట పండుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... మంగళవారం ఉదయం 6.15 గంటల సమయంలో ఇసుక ట్రాక్టర్లు వంగర మండలం ఓనెఅగ్రహారం, సంగాం రేవుల నుండి వచ్చిన ట్రాక్టర్లు, వంగరరాజాం ప్రధాన రహదారి గుండానే తరలిస్తుండటం కనిపించింది. ఇసుకతో ట్రాక్టర్‌లు పట్ట పగలు అందరూ చూస్తుండగానే అక్రమ ఇసుక తరలింపుజరుగుతున్నప్పటికీ ఎవ్వరూ పట్టించుకోవటం లేదన్నది చెప్పకతప్పదు. మండలకేంద్రానికి అతి సమీపానున్న ఈ గ్రామాల నాగావళినది అక్రమ ఇసుక రేవుల నుండి నిత్యం ఇసుకను తరలింపుజరుగుతుంది. గతకొన్నేళ్ల నుండి ఇక్కడ ఇసుక రేవుల నుండి అక్రమ ఇసుక తరలింపు ఏదెచ్చగా జరుగుతున్నప్పటికీ పట్టించుకొనే నాదుడే కనిపించలేదు. మండలంలో ఇక్కడ నుంచియే కాకుండా కింజంగి వద్ద గల వేఘావతి నదుల్లో నుండి ఇటు కింజంగి గ్రామం లో నుండి నదిలో నుండి అటు ఇరువాడ రేవు నుంచిఅక్రమ ఇసుక తరలింపు 365 రోజులు జరుగుతూ ఉన్ననూ అడిగేదిక్కే లేదు. ప్రభుత్వ అనుమతులు కానీ, ఏమి లేక జరుగుతూ ఉన్ననూ అడిగేదిక్కే లేదు. ఏవిధంగా ఎవరికి ఎప్పుడు అవసరం అయినచో ఎవరి ఇష్టం వచ్చినట్లు ఏ అనుమతులు లేకున్ననూ ఇసుక, తరలింపును నిబంధనలకు విరుద్ధంగా చేసుకొంటూన్నారు. అక్రమార్కులు యధేచ్ఛగా అక్రమ ఇసుక తరలింపునకు అడ్డూ,అదుపూ లేకపోవటం వల్ల ఎవరికి ఏది అవసరమైనానూ ఇష్టంవచ్చినట్లు అక్రమంగాతరలించుకుపోతున్నారు. వందలాది ట్రాక్టర్ల అక్రమ ఇసుక తరలించుకుంటూ లక్షలాది రూపాయలు జేబులు నింపుకొని దర్జాగా కోట్లకు పగడలెత్తుతున్నారు. మరిఈ అక్రమ ఇసుక తరలింపు ను ఒక్కఏఒక్క శాఖాధికారి ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

.ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ కు రూ.1 లక్ష విరాళం

ఎస్ఎంఎస్ డైరెక్టర్ వాకాడ గోపి

విశాలాంధ్ర-గరివిడి: ఇండిసిల్ హైడ్రో పవర్ అండ్ మాంగనీస్ లిమిటెడ్ (ఎస్ ఎం ఎస్ కంపెనీ గర్భాం వారు తమ కంపెనీ సిఎస్ఆర్ యాక్టివిటీలో భాగంగా పట్టణం లో ఉన్న ఊమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ సంస్థకు రూ.1 లక్ష రూపాయలను డొనేషన్ ఇవ్వడం జరిగింది. ఈ చెక్కును ఇండ్సిల్ కంపెనీ యూనిట్ డైరెక్టర్ అయిన వాకాడ గోపి, సెంటర్ వైస్ ప్రెసి డెంట్ జి.రామకృష్ణకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు కొండ పాలెం మేజర్ పంచాయతీ ప్రెసిడెంట్ పి. ప్రమీల కుమార్, వైస్ ప్రెసిడెంట్ బమ్మిడి కార్తిక్ ఇండిసిల్ కంపెనీ ప్రతినిధులు ఉప్పు శ్రీనివాసరావు పక్కి శ్రీనివాసరావు సరిది రాంబాబు సెంటర్ ప్రతినిధులు సివిల్ వేణుమూర్తి, అప్పలనాయుడు పాత్రుడు తదితరులు పాల్గొనటం జరిగింది.